ChimataMusic.com
Patha Patala Parnasala

# ఆకాశంలో ఆశల హరివిల్లు

చిత్రం: స్వర్ణకమలం (1988)

పాడినవారు: జానకి

సంగీతం: ఇళయరాజా

గీత రచయిత:

---

పల్లవి:

ఆఆ..ఆఆ..ఆఆఆ..ఆ

ఆకాశంలో ఆశల హరివిల్లూ

ఆనందాలే పూసిన పొదరిల్లూ

అందమైన ఆ లోకం అందుకోనా

ఆదమరచి కలకాలం ఉండిపోనా

ChimataMusic.com

ఆకాశంలో ఆశల హరివిల్లూ

Patha Patala Parnasala

ఆనందాలే పూసిన పొదరిల్లూ

చరణం 1:

మబ్బుల్లో తూలుతున్న మెరుపైపోనా..

వయ్యారివాన జల్లై దిగిరానా

సంద్రంలో పొంగుతున్న అలనైపోనా..

సందెల్లో రంగులెన్నో చిలికేనా

పిల్లగాలే పల్లకీగా.. దిక్కులన్నీ చుట్టి రానా

నా కోసం.. నవరాగాలే.. నాట్యమాడెనుగా

ఆకాశంలో ఆశల హరివిల్లూ

ఆనందాలే పూసిన పొదరిల్లూ

చరణం 2:

స్వర్గాల స్వాగతాలు తెలిపే గీతం
స్వప్నాల సాగరాల సంగీతం
ముద్దొచ్చె తారలెన్నో మెరిసే తీరం
ముత్యాల తోరణాల ముఖద్వారం
శోభలూరే సోయగానా.. చందమామా మందిరానా
నా కోసం.. సురభోగాలే.. వేచి నిలిచెనుగా

ఆకాశంలో ఆశల హరివిల్లూ
ఆనందాలే పూసిన పొదరిల్లూ
అందమైన ఆ లోకం అందుకోనా
ఆదమరచి కలకాలం ఉండిపోనా

ఆకాశంలో ఆశల హరివిల్లూ
ఆనందాలే పూసిన పొదరిల్లూ

ChimataMusic.com
Patha Patala Parnasala